RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
సోమవారం । 29 । జూన్। 2026

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించిన అదనపు డీఎంహెచ్‌వో

## 100 శాతం లక్ష్య సాధనకు కృషి చేయాలి ఏడియం అండ్ హెచ్ ఓ సైదులు



**చుంచుపల్లి, జూన్ 28 (తెలంగాణ వాణి)**

మండలంలోని పెనగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఏడి ఎం అండ్ హెచ్ఓ సైదులు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణ తీరును పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ బి. హరీష్ను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ హరీష్ మాట్లాడుతూ, పీహెచ్‌సీ పరిధిలోని మొత్తం 24 గ్రామాల్లో 05 సంవత్సరాల వయస్సు గల 2,413 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 2,379 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా 98.59 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు వివరించారు. మిగిలిన చిన్నారులకు కూడా ప్రత్యేక బృందాల ద్వారా ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ వివరాలను తెలుసుకున్న అదనపు డీఎంహెచ్‌వో సైదులు, పల్స్ పోలియో కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం విజయవంతంగా పూర్తి చేయాలని, ఒక్క చిన్నారికీ పోలియో చుక్కలు మిస్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రతి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి అర్హులైన చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సూపర్‌వైజర్లు, హెచ్‌వీలు, హెచ్‌ఈఓలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# పల్స్ పోలియో విజయవంతం: డాక్టర్ సుశ్మిత



**ధర్మారం: జూన్ 28 (తెలంగాణ వాణి )**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని నంది మేడారం పరిధిలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయినట్లు డాక్టర్ సుశ్మిత ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల లోపే అన్ని పల్స్ పోలియో కేంద్రాలలో వ్యాక్సిన్ లు అమర్చడం జరిగిందని ఎక్కడికక్కడ స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించామని తెలిపారు. 24 పల్స్ పోలియో బూతులు, 17 సబ్ బూతులు, 2 ట్రాన్సిట్ కేంద్రాలు, ఒక మొబైల్ టీం ద్వారా మండలంలోని ప్రతి గ్రామంలో 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ 2 పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. పల్స్ పోలియో టార్గెట్ 2815 కాగా 2881 మంది పిల్లలకు పల్స్ పోలియే చుక్కలు వేయించామని తెలిపారు. పల్స్ పోలియో విజయవంతం కావడంపట్ల ఆమె హర్షం వ్యక్తం చేస్తు వైద్య సిబ్బందిని అభినందించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## - ఆర్థిక సంస్కరణల రూపశిల్పికి పూర్వ విద్యార్థుల నివాళి






**భీమదేవరపల్లి, జూన్ 28 (తెలంగాణ వాణి)**

భారత మాజీ ప్రధాని, బహుమేధావి, ఆర్థిక సంస్కరణల రూపశిల్పి స్వర్గీయ పాములపర్తి నర సింహారావు 105వ జన్మదినో త్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ హై స్కూల్ వంగర పాఠశాలలో 198687 విద్యా సంవత్స రానికి చెందిన ఎస్.ఎస్.సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ పరిసర ప్రాంత మైన పోతారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్య క్రమంలో సుమారు 25 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని పి.వి.నరసింహారావు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా పలు వురు మాట్లాడుతు దేశం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రధానిగా బాధ్య తలు చేపట్టి భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశ చూపిన మహా




నేత పి.వి. నరసింహారావు అని కొనియా డారు. దేశాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించేందుకు ఆయన తీసుకున్న ఆర్థిక సంస్కరణలు భారత చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. బహుభాషా కోవిదుడు, దూరదృష్టి కలిగిన నాయకుడు, రాజకీయ మేధావిగా పి.వి.నరసింహా రావు సేవలను గుర్తుచేసుకు న్నారు. అలాగే వంగర వంటి గ్రామీణ ప్రాంత పాఠశాలలో చదివి దేశ అత్యున్నత పదవి ని అలం కరించిన నాయకుడిగా పి.వి.నిలిచారని, అదే పాఠశాలలో తాము చదువు కోవడం పట్ల గర్వంగా ఉందని పూర్వ విద్యా ర్థులు తెలిపారు. యువత పి.వి.నరసింహా రావు జీవితం నుంచి స్ఫూర్తి పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం నిర్వహణ బాధ్య తలను మందాల అయిల య్య, కొల్ల దేవేందర్రెడ్డి, బిల్ల యాదగిరి, కండె రవీందర్ చేపట్టారు. ఈ



కార్యక్రమంలో రఘం నాయకుల విజయ, నల్ల శోభారాణి, నల్ల పద్మ, ఆలేటి పద్మ, మల్లమారి అరుణ, అందె ఎల్లయ్య, ఏ లూరి మహేందర్, వొలాద్రి సంజీవు, ఆలేటి శ్రీనివాసరెడ్డి, చల్లూరి బ్రహ్మ చారి, రొంటాల రాజేశం, కొండ రాములు, వెన్న రాజమౌళి, రామారపు కొమురయ్య, కాండముత్తిని వీరనాథ్, చెప్యాల రాజిరెడ్డి, తాటికొండ రాజేందర్, కాసపోజు సంజీవచారి, మండల సంపత్‌కుమార్, జెరిపోతుల సంపత్, కొంకటి రాజేంద్రప్రసా ద్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి





## మాజీ డీసీఎంస్ చైర్మన్ కొత్వాల

**పాల్వంచ, జూన్ 28 (తెలంగాణ వాణి)**

చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి పోలియో మహ మ్మారిని నిర్మూలించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాస రావు అన్నారు. పాత పాల్వంచ 46వ డివిజన్ పరిధిలోని గడి యకట్ట, జండాల బజార్, ప్రైమరీ స్కూల్ అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్వాల విమలాదేవితో కలిసి ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, పోలియో రహిత సమాజం కోసం తల్లిదండ్రులు ప్రభుత్వ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎన్.ఎం. మమత, అంగన్ వాడీ టీచర్లు నాగమణి, రాజ్యలక్ష్మి, రమాదేవి, ఆర్.పి.లు నిమ్మల నాగమణి, యాటా అరుణ, ముత్యాల పుష్పలత, డివిజన్ నాయకులు సయ్యద్ యాకూబ్, షేక్ ఖజామియా, మసనం శరత్, సయ్యద్ కరీం, బూసి శ్రీను, షేక్ యాకుబ్, షేక్ షాకిర్, యాటానాని, బర్ల అన్వేష్, బ్యాండ్ మున్నా తదితరులు పాల్గొన్నారు.